ప్రజల మాట ప్రగతి బాట

# మేడ్చల్ నియోజకవర్గం


మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ అత్వెల్లిలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు


శామీర్‌పేట: మూడుచింతలపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ఘట్‌కేసర్ రూరల్: ఎన్ఎఫ్‌సీనగర్‌లో పెద్ద బతుకమ్మతో ఓ చిన్నారి


బోడుప్పల్: కార్పొరేషన్‌లోని 4వ డివిజన్ అనఘాపురి కాలనీలో బతుకమ్మ వేడుకలు

# సంబురంగా సద్దుల బతుకమ్మ

- ఆడిపాడిన ఆడపడుచులు
- డీజే పాటలకు యువతుల స్టెప్పులు
- బతుకమ్మ పాటలతో మారుమోగిన పల్లెలు
- ప్రత్యేక ఆకర్శనగా కోలాటం

మేడ్చల్ నియోజకవర్గంలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక్క చోట పెట్టి మహిళలు బతుకమ్మ ఆడారు. రామ రామ ఉయ్యాలో... పచ్చ పచ్చాని పల్లె... ... ఏమేమి పువ్వప్పనే.నేమేమి కాయప్పనే గౌరమ్మ... అంటూ పాటలు పాడుతూ మహిళలు, యువతులు, చిన్నారులు లయబద్ధంగా కాళ్లు, చేతులు కదుపుతూ ఆడారు. నియోజక వర్గంలోని మేడ్చల్, శామీర్‌పేట, ఘట్‌కేసర్, కీసర, మూడుచింతపల్లి మండలాలతో పాటుగుండ్లపోచంపల్లి, తూంకుంట, నాగారం, దమ్మాయిగూడ, ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీలు, జవహర్‌నగర్, పీర్జాదిగూడ, బోడుప్పల్ కార్పొషన్‌లలో సంబురాలు అంబరాన్నంటాయి. యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి, డీజే పాటలకు నృత్యాలు, కోలాటం ఆడటం ప్రత్యేక ఆకర్మణగా నిలిచింది. అనంతరం చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి, ప్రసాదాలను ఒకరికొకరు పంచుకున్నారు. *-మేడ్చల్ జోన్ బృందం, అక్టోబర్ 22*

## ప్రజలకు కలెక్టర్ దసరా పండుగ శుభాకాంక్షలు

మేడ్చల్ కలెక్టరేట్: దసరా పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. జిల్లా ప్రజలకు ఆయన దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.


కీసర: కీసరలోని పోచమ్మ ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ఘట్‌కేసర్: పోచారంలో ఎస్‌వైఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు


జవహర్‌నగర్: బతుకమ్మను నెత్తిన పెట్టుకొని వెళ్తున్న జవహర్‌నగర్ మేయర్ కావ్య


మేడ్చల్: పట్టణ పరిధిలోని కిష్టాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కీసరలో బతుకమ్మలు ఆడుతున్న యువతులు


జవహర్‌నగర్: 6వ డివిజన్ కృష్ణానగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మేడ్చల్ రూరల్: మేడ్చల్ మండలం గౌడవెల్లిలో సద్దుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు


శామీర్‌పేట: లక్ష్మాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, ఆడపడుచులు.


మేడ్చల్ కలెక్టరేట్:దమ్మాయిగూడ మున్సిపాలిటీ బండ్లగూడ 5వ వార్డులో బతుకమ్మ వేడుకలు


ఘట్‌కేసర్ రూరల్: ఎన్ఎఫ్‌సీనగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మేడ్చల్ కలెక్టరేట్: నాగారం 14వ వార్డులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


శామీర్‌పేట: అలియాబాద్‌లో బతుకమ్మ ఆటాపాటలో మహిళలు.